సంక్షేమ సారథికి ఆత్మీయ స్వాగతం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్రకు విజయవాడ నగరంలో జనం నీరాజనం పలికారు. వేలాది మంది ప్రజలు తమ అభిమాన నేతను చూసేందుకు తరలివచ్చారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గంటల కొద్దీ వేచి ఉండి జననేత జగనన్నను కనులారా చూశారు. వృద్ధులు, మహిళలు, యువతీ యువకులు, పిల్లలు ఎంతో ఉత్సాహంగా కదిలివచ్చారు. సంక్షేమ సారథికి ఆత్మీయ స్వాగతం పలికారు. నగరంలో అనేక ప్రాంతాల నుంచి వైఎస్సార్ సీపీ అభిమానులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ


సెంట్రల్ నియోజకవర్గంలో వెలంపల్లి ఫ్లెక్సీలతో అభిమానుల కోలాహలం


బస్సు యాత్ర వేదికపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి అవినాష్, సెంట్రల్ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు


జగనన్నను సెల్‌ఫోన్లలో బంధిస్తున్న దృశ్యం


అశేష జన సందోహంతో వారధి నుంచి తూర్పులోకి అడుగుపెట్టిన మేమంతా సిద్ధం జగనన్న బస్సు యాత్ర


జగనన్నకు హారుతులిచ్చేందుకు వేచి ఉన్న మహిళలు


పవర్ షాట్స్‌తో అభిమాన నేతకు స్వాగతం పలుకుతున్న ప్రజలు


ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి


వారధి మీదుగా విజయవాడ నగరంలోకి వస్తున్న జగనన్న బస్సు యాత్ర


అరచేతిలో హారతి ఇస్తున్న అభిమాని


అభిమాన నేత జగనన్నకు అభివాదం చేస్తున్న మహిళలు


జగనన్నను చూసేందుకు వీక్షిస్తున్న అభిమానులు

క్లుప్తంగా

ప్రసాదం కౌంటర్ తనిఖీ

ఇంద్రకీలాద్రి (విజయవాడపశ్చిమ): దుర్గగుడి ఘాట్‌రోడ్డులోని దేవస్థాన ప్రసాదం కౌంటర్‌ను ఆలయ ఈఓ కేఎస్ రామారావు తనిఖీ చేశారు. శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా కౌంటర్‌కు విచ్చేసిన ఆయన స్టాల్ వివరాలను పరిశీలించారు. కౌంటర్‌లో నిల్వ ఉన్న లడ్డు, పులిహోర ప్యాకెట్లు స్టాక్ బుక్‌తో సరి పోయాయా లేదా అని తనిఖీ చేశారు. ప్రసాదాల కొనుగోలుకు వచ్చే భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. కౌంటర్‌ను మరింత మెరుగ్గా ఏ విధంగా నిర్వహించవచ్చు అనే దానిపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.

జగనన్నపై టీడీపీ గూండాల దాడి హేయం

భవానీపురం(విజయవాడపశ్చిమ): నగరంలో బస్సు యాత్ర చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని టీడీపీ కూటమి గూండాలు దొంగచాటుగా రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అని, దానిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డ్ అధ్యక్షుడు షేక్ గౌస్‌మొహిద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రకు రోజు రోజుకు ఆదరణ పెరుగుతుండటంతో తమకు ఓటమి తప్పదన్న నిరాశ నిస్పృహలతో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడటం సిగ్గుచేటని పేర్కొన్నారు. నీతిమాలిన కుట్రలకు పాల్పడే వారిని ప్రజలే తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో ఆధ్యాత్మిక ఉపన్యాసం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ధర్మపథం వేదికపై శనివారం ఆధ్యాత్మిక ఉపన్యాసం ఇచ్చారు. శ్రీకనకదుర్గ ప్రభావం– కొప్పరపు కవుల ప్రాభవాన్ని మాశర్మ వివరించారు. ఆధ్యాత్మిక ఉపన్యాస కార్యక్రమానికి హాజరైన ఈఓ కేఎస్ రామారావు ఎంతో ఆసక్తిగా విన్నారు. అనంతరం ఈఓ రామారావు మాశర్మను సత్కరించి అమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం, శేషవస్త్రాలను అందజేశారు.

స్థానికుడికి, స్థానికేతరుడికి మధ్య పోటీ

- వలస పక్షులకు నియోజకవర్గంలో చోటు లేదు
- వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్


ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఆసిఫ్, మేయర్ భాగ్యలక్ష్మి

పూర్ణానందంపేట(విజయవాడ పశ్చిమ): పశ్చిమ నియోజకవర్గంలో స్థానికుడికి, స్థానికేతరుడికి మధ్య పోటీ జరుగుతోందని వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ పేర్కొన్నారు. 35వ డివిజన్ పెజ్జోనిపేటలో శనివారం ఆయన స్థానిక కార్పొరేటర్ బలసాని మణిమ్మ, మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని వంగర సుందరావు వీధి, బత్తులవారివీధి, సీఎస్ఐ చర్చి వీధి, కోపెలవారి వీధి, ఆర్సీఎం చర్చి వీధుల్లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో లక్షల కుటుంబాలు అభివృద్ధి సాధించాయన్నారు. ఎన్నికల సమయం వచ్చిందంటే ఢిల్లీ, హైదరాబాద్ నుంచి పొలిటికల్ టూరిస్టులు వస్తారని ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత మూటా, ముల్లే సర్దుకుని వెళ్లిపోతారని తెలిపారు. ఇటువంటి నాయకుల పట్ల ప్రజల్లో విశ్వాసం పోయిందన్నారు. ప్రజలు నేడు ఎంతో చైతన్యవంతులైయ్యారని తమకు ఎటువంటి సమయంలోనైనా అందుబాటులో ఉండే నాయకుడినే గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో ఏ ప్రాంతం, ఏ వీధి.. అక్కడ ఏ సమస్యలు ఉన్నాయో తెలియని సుజనాచౌదరి కోట్ల రూపాయలు ఇచ్చి సీటు కొనుక్కొని గెలిచిపోతాననే ధీమాలో ఉన్నాడని అన్నారు. కానీ నియోజకవర్గ ప్రజలు తెలివైన వారని తమ ఓటుతో ఇటువంటి వలస పక్షులకు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రాన్ని సింగపూర్, మలేషియాలా చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి రాష్ట్రంలో భూములు దోచుకున్నాడని ఆరోపించారు. వ్యవసాయం దండగ అంటూ రైతుల పొట్ట కొట్టిన చంద్రబాబు నేడు వారిపట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతులపై కాల్పులు జరిపించిన చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొలిమెట్ల శరత్‌బాబు, కార్పొరేటర్ యలకల చలపతి రావు, మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ తోలేటి శ్రీకాంత్, పార్టీ నాయకులు సంగీత్‌బాబు, సుజాత దాసు, చప్పిడి నవీన్, మూలగ బాబ్జీ, థామస్, ఫిలొమన్, మేరి, నాగరాజు, కల్యాన్, కన్నమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని కేటీ రోడ్డులోని సెయింట్ థామస్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సెయింట్ థామస్ ఇంగ్లీషు మీడియం స్కూల్, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఫైన్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. అంబేడ్కర్ చిత్రపటానికి లయన్స్ డిస్ట్రిక్ కోశాధికారి తుమ్మల రమేష్‌బాబు, స్కూల్ ప్రిన్సిపాల్ రాజు డేవిడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన జోన్ ఛైర్మన్ మీనవల్లి రాంబాబు, కేవీపీఎస్ నాయకులు కర్రే మోజేష్ అంబేడ్కర్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ధర్మ స్వరూపుడు శ్రీరామచంద్రుడు

విజయవాడ కల్చరల్: ధర్మ స్వరూపుడు శ్రీరామచంద్రుడని ఆధ్యాత్మికవేత్త మరధూరి నరసింహాచార్యులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నూతన తెలుగు సంవత్సరం ఉగాది, శ్రీరామ నవమి సందర్భంగా పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న శ్రీ మద్రామాయణ సప్తాహం కార్యక్రమాలు భక్తిరస ప్రధానంగా సాగుతున్నాయి. శనివారం నాటి కార్యక్రమంలో నరసింహాచార్యులు రామాయణంలో సేవా గుణం అంశంగా ప్రసంగించారు. లక్ష్మణస్వామి భాతృ(సోదర) ప్రేమ అన్నకు నిరంతరం సేవ చేయడం ప్రధానంగా కనిపిస్తుందని తెలిపారు. సేవా గుణానికి ప్రతీక హనుమంతుడని తెలిపారు. కార్యక్రమంలో ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ సీవీకే ప్రసాద్ నిర్వహించారు.

సీఎం జగన్‌కు అపూర్వ స్వాగతం

భవానీపురం(విజయవాడపశ్చిమ): సార్వత్రిక ఎన్నికలు రానున్న తరుణంలో వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్ యాత్ర నగరంలోకి ప్రవేశించిన సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. బస్ యాత్రలో భాగంగా ముత్యాలంపాడులోని గవర్నమెంట్ ప్రెస్ వద్దకు చేరుకున్న సీఎం జగన్‌కు ఏపీ ఐడీసీ ఛైర్‌పర్సన్ బండి నాగేంద్ర పుణ్యశీల, ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డ్ అధ్యక్షుడు షేక్ గౌస్‌మొహిద్దీన్, పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లు ఎండీ ఇర్ఫాన్, యరడ్ల ఆంజనేయ రెడ్డి, బాపతి కోటిరెడ్డి, శిరంశెట్టి పూర్ణ తదితరులు 'మేమంతా సిద్ధం' పోస్టర్లు పట్టుకుని పెత్తందార్లు, పేదలకు మధ్య జరిగే యుద్ధంలో మేము సైతం సిద్ధం అంటూ నినాదాలు చేశారు. సీఎం జగన్‌కు స్వాగతం పలికిన వారిలో వైఎస్సార్ సీపీ నాయకులు దుర్గారావు, తిరుపతిరావు, గంగాధర్‌రెడ్డి, బండి రాజకుమార్, పిళ్లా సూరిబాబు, వెంకటరావు తదితరులు ఉన్నారు.


సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతూ విక్టరీ సింబల్ చూపుతున్న పుణ్యశీల, గౌస్ మొహిద్దీన్, నాయకులు

చంద్రబాబు మూల్యం చెల్లించక తప్పదు

పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అల్లరిమూకల ద్వారా దాడి చేయించిన చంద్రబాబు తగిన మూల్యం చెల్లించక తప్పదని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. నగరంలో శనివారం జగనన్న చేపట్టిన బస్సుయాత్రకు అద్వితీయమైన ప్రజాదరణ లభించిందన్నారు. ఎటు చూసిన జనప్రభం జనం కనిపించిందన్నారు. దానిని చూసి ఓర్వలేక చంద్రబాబు తన దిగజారుడు తనంతో దాడి చేయించడం దుర్మార్గమన్నారు. తాను సీఎం జగన్ బస్సుయాత్రలో ఆయనతో పాటే ఉన్నానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ విధమైన దాడులకు తెగబడ్డవారిని ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై నమ్మకంలేని వ్యక్తులే ఈ విధమైన దాడులకు తెగబడతారన్నారు. సీఎంగా ఉన్న జగన్‌పై దాడి చేయడం అంటే యావత్ రాష్ట్ర ప్రజలపై దాడి చేసినట్లేనని పేర్కొన్నారు. ప్రధానంగా చంద్రబాబు కూటమిలోని నాయకులందరూ ఈ విధమైన రౌడీయిజాన్ని ప్రోత్సహించే నాయకులేనని స్పష్టం చేశారు. ఇది ముమ్మాటికి కుట్రేనన్నారు. దీనిపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను ముఖ్యంగా టీడీపీ నేతలను ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలు లేకుండా అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా చిన్నారుల గ్రాడ్యుయేషన్ సెర్మని

భవానీపురం(విజయవాడపశ్చిమ): స్థానిక శివాలయం రోడ్డులోని నెల్లూరు రవీంద్రభారతి పాఠశాలలో శనివారం ప్రీ ప్రైమరి, యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ సెర్మనీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథులుగా గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి, పాఠశాల జోనల్ ఇన్‌చార్జ్ శివారెడ్డి, డీన్ శ్రీకాంత్, ఏజీఎమ్ కేశవరాజు హాజరయ్యారు. చిన్నారుల ఆటపాటలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ప్రిన్సిపాల్ రాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.